నమస్తే తెలంగాణ
# ఆదిలాబాద్ - నిర్మల్
5 | నిజామాబాద్ ఆదివారం 5 జనవరి 2025 | ADILABAD NIRMAL

## ప్రభుత్వ కార్యాలయాల కోసం స్థల పరిశీలన


స్థలాలను పరిశీలిస్తున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

బోథ్, జనవరి 4 : సోనాల మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాల భవన నిర్మాణాల కోసం శనివారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అనువైన స్థలాలను పరిశీలించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలతోపాటు సాంఘిక సంక్షేమ వసతి గృహంలోని గదులను చూశారు. అనువైన వాటిని అధికారులతో కలిసి చర్చించారు. ఆయన వెంట ఎంపీడీవో రమేశ్, డిప్యూటీ తహసీల్దార్ మల్లేశ్, ఎంపీవో అతుల్ కుమార్ ఉన్నారు.

## గుండెపోటుతో రమేశ్ మృతి


రోకండ్ల రమేశ్(ఫైల్)


నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి జోగు రామన్న

ఎదులాపురం(జైనథ్) జనవరి 4 : మడాగాడ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు రోకండ్ల రమేశ్(62) శనివారం గుండెపోటుతో మృతిచెందాడు. శనివారం ఉదయం ఆయనకు గుండెపోటు రాగా కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ సాయంత్రం మృతిచెందాడు. 1989 సంవత్సరంలో జైనథ్ మండలంలో మొట్టమొదటి టీడీపీ నుంచి ఎంపీపీగా బాధ్యతలు నిర్వహించారు. 2001 నుంచి తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పని చేశారు. 2022లో రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడిగా నియమితులయ్యారు. రమేశ్ మృతి పార్టీకి తీరనిలోటని మాజీ మంత్రి రామన్న అన్నారు. ఆదివారం ఉదయం 10 గంటలకు జీఎస్టేట్ కాలనీలో అంత్యక్రియలు నిర్వహించనున్నారు.



## పెరిగిన చలి

### ఆర్లి (టీ)లో 6.2 డిగ్రీలు

ఆదిలాబాద్‌లో చలి మంటలు కాగుతున్న జనం

ఆదిలాబాద్ జిల్లాలో రోజురోజుకు ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పడుతున్నాయి. శుక్రవారం 7.1 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదు కాగా.. శనివారం భీంపూర్ మండలంలోని ఆర్లి(టీ)లో 6.2 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత రికార్డయింది. అన్ని మండలాల్లో 6.2 డిగ్రీల నుంచి 8 డిగ్రీల లోపు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. సాయంత్రం 6 గంటలకు ప్రారంభమైన చలి తీవ్రత ఉదయం 9 గంటల వరకు కొనసాగుతున్నది. ఇగం కారణంగా జనం బయటకు రావాలంటే భయపడుతున్నారు. చలి నుంచి రక్షణ పొందడానికి స్వెట్టర్లు, మంకిక్యాప్‌లు ధరిస్తున్నారు. చలిమంటలు వేసుకుంటూ ఉపశమనం పొందుతున్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో చలి తీవ్రత ఎక్కువగా ఉంటుంది.

- ఆదిలాబాద్, జనవరి 4(నమస్తే తెలంగాణ)



# మళ్లీ పులి భయం

## పెద్ద పులి దాడిలో మూడు ఆవులు మృతి

- భయాందోళనలో గ్రామస్తులు
- అప్రమత్తంగా ఉండాలంటున్న అధికారులు

తాంసి(భీంపూర్), జనవరి 4 : భీంపూర్ మండలంలోని పిప్పల్‌కోటి, గొల్లఘాట్, తాంసి(కే) శివారులో పెద్ద పులి భయం మొదలైంది. రైతులు పొలాలకు వెళ్లడానికి జంకుతున్నారు. శుక్రవారం సమీప అటవీ ప్రాంతానికి మేత కోసం వెళ్లి ఆవులు తిరిగి రాకపోవడంతో శనివారం ఉదయం అటవీ ప్రాంతంలో వేతుకుతుండగా మూడు ఆవులు మృత్యువాత పడ్డట్టు గ్రామస్తులు గమనించారు. అటవీ శాఖాధికారులకు సమాచారం అందించడంతో తాంసి బీట్ ఆఫీసర్ సాయి, యానిమల్ ట్రాకర్ సోనేరావ్‌తో కలిసి ఘటన స్థలాన్ని పరిశీలించారు. తాంసి(కే) గ్రామానికి చెందిన చంద్ చేనులో మరణించి ఉన్న లేగ దూడల వద్ద పులి పాద ముద్రలను పరిశీలించారు. ఘటన చోటు చేసుకున్న ప్రాంతం మొత్తం పరిశీలించినప్పటికీ పాద ముద్రలు లభించలేదు. పక్కనే ఒక అటవీ పంది మృతదేహం కనిపించింది. పులి దాడిలో లేగ దూడలు మృతి చెందలేదని రైతులు అప్రమత్తంగా ఉండాలంటూ ఎఫ్ఎస్‌వో భూపతిరావు తెలిపారు. ఇదిలా ఉంటే.. యేటా ఇక్కడి ప్రాంతానికి ఇదే సమయంలో పక్కనే ఉన్న అటవీ ప్రాంతం నుంచి పులులు వస్తుంటాయి. ఈ ఘటనతో పెద్ద పులి వచ్చి ఉంటుందని పెద్దలు భయాందోళనకు గురవుతున్నారు. మరోవైపు గొల్లఘాట్ గ్రామంలో మేకల కాపరులకు శుక్రవారం పులి అరుపులు పెద్దగా నిపించాయని, దీంతో ఆ ప్రాంతానికి పశువులను మేపడానికి వెళ్లడం లేదని తెలిపారు. మళ్లీ పులి భయం మొదలవడంతో గ్రామస్తులతోపాటు రైతులు సాయంత్రం ఐదు గంటలు దాటితే పొలం వైపు వెళ్లడానికి భయపడుతున్నారు. ఏది ఏమైనా పిప్పల్ కోటి, తాంసి(కే), గొల్లఘాట్ ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఫారెస్ట్ అధికారులు సూచిస్తున్నారు.

### చేనుకు వెళ్లాలంటే భయం వేస్తుంది..

పొద్దు వంగక ముందే చేనులో పనులు ముగించుకుని ఇండ్లకు వస్తున్నాం. నిన్న చేనులో మూడు లేగ దూడలు సచ్చిపోవడంతో మా ఊళ్లో మళ్లీ పులి భయం మొదలైంది. గొల్లఘాట్ పెద్ద ఒర్రెలో పులి అరుపులు వినిపించాయని ఆ ఊరోళ్లు అంటున్నారు. పొలం పనులు చేయడానికి భయంతో కూలీలు కూడా రావడం లేదు. చేనుకు వెళ్లాలంటేనే భయం వేస్తున్నది.

- షేక్ జావిద్, రైతు, పిప్పల్‌కోటి.




ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న అటవీ శాఖ అధికారులు


పదవీ విరమణ పొందిన అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలను సన్మానిస్తున్న కలెక్టర్, అధికారులు

## అంకితభావంతో పనిచేస్తేనే గుర్తింపు

ఎదులాపురం, జనవరి 4 : అంకితభావంతో విధులు నిర్వహిస్తే ప్రత్యేక గుర్తింపు సాధించవచ్చని ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా అన్నారు. శనివారం అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలకు పదవీ విరమణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం అంగన్‌వాడీ టీచర్లు, ఆయాల సేవలను కొనియాడుతూ వారిని శాలువా, జ్ఞాపికతో సత్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ.. బాలింతలు, గర్భిణులు, చిన్నారులకు పౌష్టికాహారం అందచేస్తూ, వారి ఆరోగ్య రక్షణలో కీలకపాత్ర పోషిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు సంద అశోక్, ఐసీడీఎస్ పీడీ సబిత, ఏసీడీపీవో మిల్కా, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల కోసమే పోలీసులు

- పోలీసుల ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం
- రెండు వేల దుప్పట్లు పంపిణీ
- ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ గౌష్ ఆలం

ఇచ్చోడ, జనవరి 4 : ప్రజల కోసమే పోలీసులు పని చేస్తున్నారని ఎస్పీ గౌష్ ఆలం అన్నారు. సిరిచెల్మ గ్రామంలో ఆదిలాబాద్ జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వృద్ధులకు రెండు వేల దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. రైతులు గంజాయి సాగు చేయవద్దని, సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బ్యాంకుల నుంచి ఫోన్‌లు రావని, ఎవరికీ ఓటీపీ, ఆధార్ నంబర్ చెప్పొదన్నారు. అనంతరం దుప్పట్లను పంపిణీ చేసిన రోటరి ఫౌండేషన్ సభ్యులు చిత్ర, ప్రేమేందర్, వైద్యులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ అడిషనల్ డీఎస్పీ కాజల్ సింగ్, డీఎస్పీ నాగేందర్, ఇచ్చోడ సీఐ భీమేశ్, ఎస్సైలు తిరుపతి, శ్రీకాంత్, శివరాం, వైద్యులు రవీందర్ రాథోడ్, హిమబిందు, కిరణ్, ధర్మ, రంజిత్, చైతన్య, మాజీ ఉప సర్పంచ్ అజీమ్, తదితరులు పాల్గొన్నారు.


శిబిరానికి హాజరైన ప్రజలు


దుప్పట్లను పంపిణీ చేస్తున్న ఎస్పీ గౌష్ ఆలం

# ప్రమాదాల నివారణకు జాగ్రత్తలు పాటించాలి


జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న కలెక్టర్, టీడీసీ

ఎదులాపురం, జనవరి 4 : రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలు జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ రాజర్షి షా సూచించారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా శనివారం ఆర్టీసీ బస్టాండ్ నుంచి ఆటో ర్యాలీ నిర్వహించారు. కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి ప్రారంభించారు. పట్టణంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ.. పట్టణంలో ఎక్కువగా ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్స్‌ను గుర్తించి.. స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేసేలా ప్రణాళికలు రూపొందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డీటీసీ రవీందర్ కుమార్, ఆర్టీసీ ఆర్ఎం సోలోమన్, డీఎం కల్పన, ఎంవీఐ శ్రీనివాస్ పాల్గొన్నారు.

### వాహనదారులకు పూలు, చాక్లెట్లు ఇస్తూ..

జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా శనివారం ఓ ప్రైవేటు పాఠశాల ఆధ్వర్యంలో కలెక్టర్ చౌక్ వద్ద అవగాహన కల్పించారు. వాహనదారులకు పూలు, చాక్లెట్లు ఇస్తూ హెల్మెట్లు ధరించాలని, సీట్ బెల్టు పెట్టుకోవాలని సూచించారు. ట్రాఫిక్ సీఐ ప్రణయ్ కుమార్ విద్యార్థులను అభినందించారు. ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించడంలో భాగంగా జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

### రోడ్డు భద్రత మాసోత్సవాలను నిర్వహించాలి

రోడ్డు భద్రత మాసోత్సవాలను ఘనంగా నిర్వహించాలని కలెక్టర్ రాజర్షి షా అన్నారు. శనివారం రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా ఆటో రిక్షాల ద్వారా అవగాహన కల్పించారు. అనంతరం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో రోడ్డు భద్రత మాసోత్సవాల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ఉప రవాణా కమిషనర్ పి.రవీందర్ కుమార్, డీటీవో ఎస్.శ్రీనివాస్, ఎంబీఏలు అల్లే శ్రీనివాస్, ప్రదీప్, యశ్వంత్ కుమార్, ఏఎంవీలు హరిచంద్ర కుమార్, విజయ్ కుమార్, ప్రత్యూష, విద్యాధరరెడ్డి పాల్గొన్నారు.

### శిశు మరణాల నివారణకు చర్యలు చేపట్టాలి

నవజాత శిశువు నుంచి ఐదేండ్ల వరకు మరణాలు సంభవించకుండా ఉండడానికి చర్యలు చేపట్టాలని కలెక్టర్ రాజర్షి షా అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమీక్ష నిర్వహించారు. జిల్లా వైద్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో గతేడాదిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో జరిగిన శిశు మరణాలపై మెడికల్ ఆఫీసర్లు, ఏఎన్ఎం, ఆశ వర్కర్లను శిశు మరణాలకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌వో నరేందర్ రాథోడ్, అడిషనల్ డీఎంహెచ్‌వో గజానంద్, డిప్యూటీ డీఎంహెచ్‌వో సాధన, తదితరులు పాల్గొన్నారు.

### చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి


విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని కలెక్టర్ రాజర్షి షా అన్నారు. శనివారం కలెక్టరేట్ నుంచి ఆరోగ్య పాఠశాల కార్యక్రమం మూడో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఆరోగ్య పాఠశాల కార్యక్రమంలో చేపడుతున్న వాటి వివరాలు, ప్రయోజనాలను 43 పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులతో కలెక్టర్ నేరుగా పంచుకున్నారు. అనంతరం స్టూడెంట్ చాంపియన్ విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఈవో ప్రణీత, ఆరోగ్య పాఠశాల అనుసంధానకర్త అజయ్, పాఠశాల హెచ్ఎం గోపాల్‌సింగ్ తిలావత్ పాల్గొన్నారు.

# ఇబ్బందులు లేకుండా చూడాలి

నిర్మల్ అర్బన్, జనవరి 4 : నిర్మల్‌లో నిర్వహించే ఉత్సవాలకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేపట్టాని కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శనివారం నిర్మల్ పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో ఆదివారం నుంచి నిర్వహించే నిర్మల్ ఉత్సవ ఏర్పాట్లను ఆమె పరిశీలించారు. అధిక సంఖ్యలో ప్రజలు హాజరవుతారని, ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. అనంతరం అధికారులతో కలిసి ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ ఉపేందర్‌రెడ్డి, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిశోర్ కుమార్, డీఆర్డీవో విజయలక్ష్మి పాల్గొన్నారు.

### భద్రత మాసోత్సవాలను నిర్వహించాలి..

రహదారుల భద్రత మాసోత్సవాలను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర రవాణ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుంచి రవాణ శాఖ ప్రత్యేక కార్యదర్శి వికాస్‌రాజ్ అధికారులతో రోడ్డు భద్రత మాసోత్సవాల నిర్వహణపై కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లాలో ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్న ప్రదేశాల వివరాలను తెలుసుకున్నారు. ప్రమాదాలు జరిగే ప్రదేశాల్లో హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని సూచించారు.


ఏర్పాట్లను పరిశీలిస్తున్న నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్

# అంధుల ఆరాధ్యదైవం లూయిస్ బ్రెయిలీ


అంధులను సన్మానిస్తున్న అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

నిర్మల్ చైన్‌గేట్, జనవరి 4 : అంధుల ఆరాధ్యదైవం లూయిస్ బ్రెయిలీ అని అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అన్నారు. లూయి బ్రెయిలీ 216వ జయంతిని పురస్కరించుకుని వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలో శనివారం వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా లూయిస్ బ్రెయిలీ చిత్రపటానికి అదనపు కలెక్టర్, దివ్యాంగులు పూలమాల వేసి నివాళులర్పించారు. దివ్యాంగులతో కలిసి కేకు కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన అంధులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీవో విజయలక్ష్మి, సీడీపీవోలు నాగమణి, సరిత, ఏసీడీపీవో నాగలక్ష్మి, ఎఫ్ఆర్‌వో మధుసూదన్ పాల్గొన్నారు.

## కండ్లకు గంతలు కట్టుకుని..

ఎదులాపురం, జనవరి 4 : సివిల్ సప్లయ్ హమాలీలు తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేపడుతున్న సమ్మె శనివారం నాటికి నాలుగో రోజుకు చేరుకున్నది. ఇందులో బాగంగా కండ్లకు గంతలు కట్టి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సిర్ర దేవేందర్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సివిల్ సప్లయ్ హమాలీ యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మె సివిల్ సప్లయ్ కమిషనర్‌కు, రాష్ట్ర ప్రభుత్వానికి కనిపించడం లేదా అని ప్రశ్నించారు.


కండ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలుపుతున్న హమాలీలు


విద్యార్థులతో మాట్లాడుతున్న పీవో ఖుష్బూ గుప్తా

## ఆశ్రమాల్లో విద్య మెరుగుపడాలి

ఉట్నూర్, జనవరి 4 :ఐటీడీఏ పరిధిలోని ఆశ్రమాల్లో చదువుతున్న గిరిజన విద్యార్థుల విద్య మెరుగుపడాలని పీవో ఖుష్బూ గుప్తా అన్నారు. శనివారం ఉట్నూర్ బాలికల ఆశ్రమ పాఠశాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్య, సౌకర్యాలపై ఆరా తీశారు. ఉపాధ్యాయుల అటెండెన్స్, స్టాక్ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పదో తరగతి పరీక్షలు దగ్గరపడుతున్న దృష్ట్యా విద్య మెరుగుగా అందించాలని, మెనూ పాటించాలని సూచించారు.

## బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనే ధ్యేయం

ఎదులాపురం, జనవరి 4 : బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనే ధ్యేయంగా కార్యక్రమాలు చేపడుతున్నామని జిల్లా బాలల సంరక్షణ అధికారి రాజేంద్రప్రసాద్ అన్నారు. ఆపరేషన్ 11 స్మైల్‌లో భాగంగా శనివారం పలు చౌక్‌ల్లోని షాపులను అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ రాజలింగు, ఆపరేషన్ స్మైల్ ఎస్సై గౌతమ్ పవర్ తనిఖీలు చేపట్టారు. అక్కడ పని చేస్తున్న సిబ్బంది వివరాలు, ఎంతమంది బాల కార్మికులు ఉన్నారని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో ఆపరేషన్ స్మైల్ పకడ్బందీగా అమలు చేస్తున్నామని తెలిపారు. రెస్క్యూలో నలుగురు పిల్లలను గుర్తించామన్నారు. కార్యక్రమంలో రెస్క్యూ టీంలో ఆపరేషన్ స్మైల్ కానిస్టేబుళ్లు, షూర్ ఎన్జీవో జిల్లా కో-ఆర్డినేటర్ కె.వినోద్ పాల్గొన్నారు.


తనిఖీ చేస్తున్న రాజేంద్రప్రసాద్

## స్పిక్ మెకే సదస్సులో ఆర్జీయూకేటీ వీసీ

బాసర, జనవరి 4 : హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో శనివారం నిర్వహించిన స్పిక్‌మెకే 10 అంతర్జాతీయ కన్వెన్షన్ అడ్వైజరీ బోర్డు సదస్సులో ఆర్జీయూకేటీ బాసర వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ గోవర్ధన్ పాల్గొని ప్రసంగించారు. ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అధ్యక్షతన వహించారు. ఈ కార్యక్రమంలో ఐటీఈ అండ్ సీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రంజన్, ఐఐటీ డైరెక్టర్ ప్రొఫెశ్రీసర్ మూర్తి, ఐఐఐటీ డైరెక్టర్ నారాయణ్, బిట్స్ పిలానీ వైస్ ఛాన్స్‌లర్ రామ్‌గోపాల్ పాల్గొన్నారు.


సదస్సులో పాల్గొన్న వీసీ గోవర్ధన్